**అడల్ట్స్ ఓన్లీ కథ!**

పెళ్లికి ముంద నాక్కాబోయే భర్త ఒక రచయితని నాక తెలుసు.

ఆయన పేరు సా రంగపాణి. 'పాణి' అనే పేరుతో రచనలు చేస్తాడని అ తని తల్లి చెప్పింది. ఎందుకో ఈ విషయం నాక్కాస్త ంతగా అనిపించింది.

నేను పెద్దగా చదువు కోకపోయినప్పటికీ... తెలుగు సబ్జెక్ట్‌లో రచయితల గురించి బాగానే తెలుసుకున్నాను. కానీ నేను ఎప్పుడూ వారి గురించి పెద్దగా ఆలోచించలేదు. నిజా కి రచయితలు అంటే ఎప్పుడూ ఆలోచిస్తూ, ఒక ఏకాంత ప్ర దేశంలో ఒంటరిగా కూర్చుని ఏదో రాస్తూ వుంటారని అ కునేదాన్ని.

ఈయన్ని చూశాక అంద కే ఆశ్చర్యపోయాను. ఇతను అసలు రచయిత అంటే ఎవరూ నమ్మరు. అం కేనేమో ఆ సంగతి ఎవరితో చెప్పు కోడు.

నేను ఒక పెద్ద కుటుంబం లో ముగ్గురబ్బాయిలు, ఇద్దర మ్మా యిల్లో చివరిదానిగా పుట్టాను నాన్న నా పదేళ్ల వయసులో బ్బు చేసి పోయాడు. అన్నయ్యలు ఏదోలా కష్టపడుతూ కుటుంబాన్ని నెట్టుకొచ్చారు. చివరికి నా పెళ్లి మాత్రం వారికి పెద్ద సమస్య మారిపో యింది. అప్పటికి వున్న ఆ ఇ టిని అమ్మేసి ఆ డబ్బుతో నా పెళ్లిచేసి, మి న అప్పులు అన్నీ తీర్చేద్దామనే ఆలోచన వారిలో తర్జనభర్జనలు మొదలై చిన్న ప్ప ఘర్ష ణల దాకా వెళ్లింది పరిస్థితి.

ఆ ఇల్లు అమ్మడం అమ్మ కిష్టం లేదు. అది తరత రాలుగా వస్తున్న వారస త్వపు గుర్తనీ, దాన్ని తను బతికున్నంతవరకూ చూసుకుంటూ అందులోనే తన ప్రాణం వెళ్లి పోవాలనీ అమ్మ మొండి పట్టు పట్టింది.

నిజానికి ఆవిడ మనసులో మరో ఆలోచన వుందని అందరికీ తెలుసు.

ఆ ఇంటిలో ఒక సగం అద్దెకిచ్చి, ఆ వచ్చిన డబ్బుతో తన కడుపుకింత ముద్ద వండుకుతింటూ అక్కడే 'కృష్ణా రామా' అంటూ కాలక్షేపం చేయాలని అనుకుంటోంది. ఇల్లే గనక అమ్మితే తిరిగి పైసా కనిపించకపోగా తన బతుకు వీధి పా వుతుందని ఆమెకు భయం.


''మరయితే వసుధ పెళ్లి చేసేదెలా? దాన్ని అలాగే పెళ్లీ పెటాకుల్లేకుండా వుంచుదామా?'' అన్నాడొక అన్నయ్య.

''కొంచెం బంగారం నా వంటి మీద మి లింది. దాంతో దానికి తగిన వాడిని చూసి పెళ్లి కానిచ్చేద్దాం. దాని అదృష్టం ఎట్లావుంటే అట్లా జరుగుతుంది. లక్షల కట్నం ధారపో మాత్రం మంచివాడు దొరుకుతాడనీ, దాన్ని బాగా చూసుకుంటాడనీ నమ్మకం ఏముంది?'' అంది అమ్మ.

''ఆ బంగారం పెళ్లి ఖర్చులక్కూడా స పోదు. ఇంక లాంఛనాలెక్కడ నుంచి తెద్దాం? అయినా కట్నం లేకుండా దాన్నెవడు చేసుకుంటాడు?''

''మన ఎదురింట్లో వున్న రాజమ్మ ఒక సంబంధం గురించి చెప్పింది. ఎవరో విడాకులిచ్చిన అబ్బాయి వున్నాడట. అతను పదేళ్ల క్రితం ఎవరో అమ్మాయిని చేసుకుని, ఆ అమ్మాయికి మూర్ఛ రోగం ఉందని తర్వాత తెలిసి ఆమెకి విడాకులిచ్చాడట. పెద్దగా కట్నం అడగడం లేదు వాళ్లు. ఒకసారి మన వసుధని చూసెళ్లమని చెప్పాను'' అమ్మ చెప్పింది.

అన్నయ్యలతో పాటు నేనూ కంగా రుగా,



**కోలపల్లి ఈశ్వర్**

# జీవితాంతం ప్రేమానురాగాలు

భయంగా చూశాను.

పెళ్లయిన వాడికి, విడాక ిచ్చినా సరే... భార్యగా వెళ్లడ ం అంటే ఎంతో తల వంపులుగా అనిపిస్తున్నది. బ ధువుల్లో, తెలిసిన వాళ్లలో ుఖ్యంగా నా ఫ్రెండ్స్‌లో ఎంత చులకనగా ంటుంది?

అన్నయ్యలు ఎంత సర్దిచె ప్పాలని ప్రయత్నించినా అమ్మ మాట మార్చలేదు. ఇల్లు అమ్మాలంటే ముందు న శవం కళ్ల చూడాలని బెదిరించింది.

ఇంక చేసేదేమీ లేక పెళ్లి ొపులు ఏర్పాటు చేశారు.

అందరూ నాపై సానుభ ూతి చూపిస్తున్నవారే. నాకెంత దుఃఖంగా వున్నా ఎదురు తిరిగే శక్తి లేదు.

అమ్మ సుఖంగా వుండడ ే నాక్కావాలి. అందుకే నా బాధను నాలోనే అణచుకున్నాను. అయినా నేనేమీ గ ప్పగా చదవలేదు. పదో తరగ ి ఫెయిలయ్యాను. రెండు సంవత్సరాల నుంచీ ంట్లో ఖాళీగా వున్నాను. నేను అందగత్తెను కాను. నాలో కనీసం సాధారణ అం ం కూడా లేకపోగా ఎలాంటి ఆకర్షణ కూడా లేదు. నన్ను చూసిన ఏ అబ్బాయి ూడా మొహం పక్కకు తిప్ప కోకుండా వెళ్లలేదు. ఈ పెళ్లికి ఒప్పుకోక ఎదిరిం పోరాడ్డానికి అనుకూలమైన పరిస్థితులు కనిపించ లేదు.

పెళ్లి చూపులయ్యాయి.

నిజానికి అతను నాకన్నా వయసులో పదేళ్లు పెద్దవాడు. పక్కనున్న నా స్నేహితురాలు నొసలు చిట్లించిం . నాకూ నచ్చలేదు. మనిషి ఏదోలా కనిపిస్తున్నాడు. మంచివాడులా మాత్రం తో ుడం లేదు.

కానీ అతను సరేనన్నాడ మరో మాట లేకుండా పెళ్లి జరిగిపోయింది.

పెళ్లిలో అతని వైపున ఒ స్నేహితుడు కూడా కనిపిం లేదు. మొహం గంటు పెట్టుకుని వున్నాడు. ఎందుకో తెలియ ు. అందరూ అతని వాలకం చ ూసి విస్తుపోయారు. మొదటే పెళ్లెం ర వాడు, ఆపైన అదోలా సీరియస్‌గా ున్నాడు.

ఆ రాత్రంతా నాకు నిద్ర పట్టలేదు.

''ఇంతకంటే మంచివా ి నీకు దొరక లేదా?'' అని కోప్పడుతూ ళ్లారు నా ఫ్రెండ్స్ అందరూ.

సరేలే... నేను మాత్రం ెలా వున్నాను? గంతకు తగ్గ బొంత అని సరిపెట్టుక న్నాను. కానీ అతని ప్రవర్తన గురించి ఏదో అనుమా ం.

మరుసటి రోజు శోభన ం.


ఇంటికి అర్ధరాత్రి చేరా ు. అతని నోట్లోంచి గుప్పున సిగరెట్ వాసన. ఒ ంతా మందు వాసన.

ఏమీ మాట్లాడకుండా ళ్లి తన తల్లిదండ్రుల వద్ద కూర్చుని భోరు ఏడవసాగాడు.

నేను హడలిపోయాను.

అతనెందుకేడుస్తున్నాడ తెలియదు. ఆ ముసలివాళ్లు మ ాత్రం నోరు మెదపలేకపోతున్నారు.

ఇంట్లో అతని మేనత్త ఒకా విడ వుంది. ఆవిడ- ''వెళ్ల నాయనా వెళ్లు. ఆడది ఎల వుంటే ఏం? సుఖానికి బా నే



వుంటుంది. పోను పోనూ నీకూ బాగానే అనిపిస్తుంది'' అని అతనితో అంటున్నది.

నేను తెల్లబోయాను. అప్పుడర్థమైంది... అతనికి నేనంటే ఇష్టం లేదని.

ఒక్కసారిగా చిర్రున కోపం ముంచుకొచ్చింది. ఇష్టం లేకపోతే ఎందుకు చేసు న్నాడు? మనసు నిండా చీకట్లు కమ్ముతున్నాయి. ఏడుపు మాత్రం రావడం లేదు.

ఇంతలో అతడు లోపలికి వచ్చి తలుపు గడియ వేశాడు.

చేతిలో వున్న బాటిల్ ఎత్తి నోట్లో మందు పోసుకుని, ఆ ఘాటుకి తట్టుకో లేక ఉఫ్‌మంటూ గట్టిగా వూదాడు. నావైపు చూశాడు.

అతని రూపం భయంకరంగా మాత్రమే కాదు, అసహ్యంగా కూడా వుంది.

బాటిల్ పక్కన పడేసి నా పక్కగా వచ్చి కూర్చున్నాడు, మంచంపై.

ఆరోజు మధ్యాహ్నం అతని తల్లి చెప్పిన మాటలు గుర్తున్నాయి. అతను చదువుకున్న యిత అనీ, బాగా చదువుకున్నవాడనీ.

మరి ఇదేమిటి? ఇలా వున్నాడీ మనిషి!

నాకంతా అయోమయంగా అనిపించసాగింది. ఇతన్ని ఎలా అర్థం చేసుకోవాలి? వయసులో, చదువులో నాకన్నా అధికుడు. ఇతనికి నేనేం చెప్పగలను?

## సిమ్రాన్‌కి కొత్త క్రేజ్

**తమిళనాట ఇప్పుడు సిమ్రాన్‌కి సరికొత్త క్రేజ్ వచ్చేలా వుందంటున్నారు చెన్నయ్ సినీ జనాలు. దర్శకుడు సూర్య తొలిసారి హీరోగా నటిస్తున్న 'న్యూ' అనే సినిమాలో నాయికగా నటిస్తున్న సిమ్రాన్ ఆ సినిమాలో ఓ ముద్దు సీన్‌లో పాల్గొందిట. దాన్నే పోస్టర్స్ పబ్లిసిటీలో ప్రముఖంగా వాడుకున్నారు నిర్మాతలు. దాంతో ఈమధ్య కాస్త డల్ అయిన సిమ్రాన్ కెరీర్‌కి కొత్త ఉత్సాహం వచ్చినట్టయింది. కమల్‌హాసన్ తర్వాత ఆమె తెరపై కిస్ చేసిన రెండో హీరోగా సూర్య అని విశేషంగా చెప్పుకుంటున్నారు.**

గదిలో బెడ్‌లైట్ వెలుగు తోంది. ప్రత్యేక ఏర్పాట్లు ఏమీ లేవు. అతను కాసేపు సందేహంగా చూసి, వున్నట్టుండి నన్ను వెనక్కి తోసి- ఓ చెట్టు బోదెలా నాపై విరుచుకు డ్డాడు.

• అంతే...

మరో మాట లేదు. నేను మెసులాడలేదు. ఒక నిర్జీవమైన శిలలా, బొమ్మలా వుండిపోగా, అతను ఆకలిగొన్న ముష్టివాడు దొ కిన అన్నం ముద్దను ఆబగా తింటున్నట్టుగా తన పని తాను చేసుకుపో యాడు.

ఆ రాత్రి మళ్లీ మళ్లీ నా శరీరంతో ఆటలాడుకుంటూ గడిపాడు. నాలో ఏ ఆలోచనా లేదు. మౌనంగా, యాంత్రికంగా ఆ రాత్రి గడచిపో యింది.


మర్నాడు ఏమీ జరగనట్టుగా అతను ఫ్యాక్టరీకి వెళ్లిపోయాడు. అక్కడ అతను ఏదో గుమాస్తా అనీ, లెక్కలు రాసే పనీ అని చెప్పారు. నాతో మంచీ చెడ్డా మాట్లాడేవాళ్లు, కబుర్లు చెప్పేవాళ్లు కూడా అక్కడ లేరు. అత్తా మామలు మగ్గం పనిమీద వుంటారు. వండడం, బట్టలుతకడం, అంట్లు తోమడం అన్నీ చేసి నడుం వాల్చి, ఇక నా భర్త గురించి ఆలోచిస్తుంటాను.

యధావిధిగా రాత్రి పకొండు గంటలకు ఇంటికి రావడం... పల్లీ ఏడవడం, మందు కొట్టి నాపై వాలి పడం... ప్రతి రోజూ ఇదే రొటీన్ అయి పోయింది.

ఆదివారం అయితే షల్ ప్రోగ్రాం... రోజంతా స్సా చేస్తూ, పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ దండ్రులతో ఘర్షణ పడుతుండేవాడు.

ఇదేం జీవితమో నాక అంతుబట్ట లేదు.

అతని ప్రవర్తన గురిం అతని తల్లి దండ్రుల్ని అడగవలసిన సరమే లేకుండా పోయింది.




అతను ఆ ఉత్తరాలు చదువుకోవడం మొదలుపెట్టాడు.

ఒక కవరులోని ఉత్తరం బయటికి తీసి చదివాక అతని ముఖంలో రంగులు మారసాగాయి.

చదవడం పూర్తి చేసి నా వైపు తీక్ష ణంగా చూశాడు.

''ఈ ఇంట్లో జరుగుతున్న సంగ తులు నీ ఫ్రెండ్స్‌కి చెప్పావా?'' అన్నాడు కోపంగా.

''లేదు. ఏం?'' అన్నాను.

''ఎవరో రజిత అంట. తిక్క తిక్కగా ఈ ఉత్తరం రాసింది''

''మాకు తెలుసమ్మా వాడి సంగతి. ఏదో వాడికో పిల్లో పిల్లాడో పుడితే మా వంశం నిలబడుతుందన్న ఆరాటంతో ఈ పెళ్లి చేశాం. ఇక్కడ జరిగేవేవీ మీ ఇంట్లో వాళ్లకి చెప్పకు'' ) బతిమాలారు.

నాకు నవ్వాలో ఏడవా ో అర్థం కాలేదు.

పాపం... ఆ ముసలా కోరిక తీరే మార్గం ఏదీ? ఇలాంటి వాడి అంశ నా కడుపులో పెరగడం ఇష్టం లేక మాత్రలు వాడుతున్నాను కదా! ఇతనిలో మార్పు వచ్చేదాకా నా నిర్ణయం మ ర్చుకునే ప్రసక్తే లేదు. కానీ చూస్తూ చూస్తూ ఆ అమాయకులను మోసం చేయడం కూడా పాపమే అవుతుంది. అందుకే ఏదో ఒక విధంగా ఇతనితో విష యం తేల్చుకోవడం మంచిదనుకున్నాను.

ఒకరోజు అతను ఒం ో బాగాలేదని ఫ్యాక్టరీకి సెలవు పెట్టి ఇంట్లోనే పడుకు న్నాడు. నేను పోస్టులో వచ్చిన ఉత్తరాలు తెచ్చి అతనికిచ్చాను.

''ఏదీ నన్ను చూడనివ్వండి''

''నీకేం అర్థమవుతుంది? నేను చెబ్తా విను. తను నా అభిమాని అట. ఒక కథ రాస్తున్నదట. ముగింపు చెప్పమని అడుగుతున్నది''

పళ్లు పట పట కొరికాడు.

''ఏమిటా కథ?''

''నా కథే. ఒక నరరూప రాక్షసుడట. ఇష్టం లేని పెళ్లి చేసుకుని భార్యని ఓ పశువులాగా అనుభవిస్తూ నరకం చూపిస్తుంటాడట. ఆవిడ అమాయకురాలట. ఈ కథకి ముగింపేమిటని రాసింది. స్టుపిడ్. ఇది ఖచ్చితంగా నీ ఫ్రెండ్ ఎవతో చేసిన పనే. చెప్పు... ఎవరా అతి తెలివి జిత్తులమారి? నామీదే ప్రాక్టికల్ జోక్స్ వేస్తుందా? చెప్పవే..ఎవతె అది?'' అంటూ మంచం పై నుంచి లేచి నా జడ పట్టు కుని లాగి కొట్టబోయాడు.


# ఉత్తర భారత యాత్రలు

| | Tour | Frequency | Fare Rs. |
|---|---|---|---|
| 1. | **Vaishno Dev Dalhousie**-Amritsar-Kullu-Manali-Delhi. | Every Mon. | 4,500/- |
| 2. | Delhi-Shimla-Kullu-Manali-Rohtang pass-Chandigarh-Kurukshetra-Delhi. | Every Friday | 3,500/- |
| 3. | Delhi-Jaipur-Amer-Pushkar-Agra-Delhi *(By A/C Coach)* | Every Mon. | 2,000/- |
| 4. | Delhi-Mussoorie-Haridwar-Rishikesh- Lakshman Jhoola-Delhi | Every Tue./Fri. | 1,000/- |
| 5. | Delhi-Badrinath-Kedarnath-Delhi. | Every Mon./Fri. | 4,000/-* |
| 6. | Delhi-Badrinath-Kedarnath-Gangotri-Yamunotri-Delhi. | Every Fri. | 6,500/-* |
| 7. | Delhi-Mathura Agra-Allahabad-Varanasi-Sarnath-Gaya-Bodh Gaya-Ayodhya-Delhi | Ist & 3rd Saturdays | 5,500/-* |

Fare includes twin sharing room accommodation, transport and guide services. We are running L.F.C tours for all Bank employees. All tours are by Super Deluxe buses, starting from our New Delhi Office. Contact our offices for advance reservations at **Mumbai Ph: 4326895, Chennai Ph: 5385253, Bangalore Ph: 2262633, Vizag Ph:745565, Vijayawada Ph: 576624.**

మీరు ఢిల్లీ వచ్చినపుడు అధునాతన సౌకర్యములతో నిర్మింపబడిన 100 రూములు గల హోటల్ సదరన్‌లో బస చేయండి. రుచికరమైన తెలుగు భోజనం మా హోటల్లోని అమరావతి/ సుప్రభాత్ రెస్టారెంట్లలో మాత్రమే లభించును

**HOTEL SOUTHERN /**

*Includes vegetarian food enroute.

**SOUTHERN TRAVELS (P) LTD.**

(Recognised by Ministry of Tourism, Govt. of India)
Since 30 years in service
ఢిల్లీలోని తెలుగువారి ప్రముఖ వాణిజ్య సంస్థ

**Head Office:** 18/2. Arya Samaj Road, Karol Bagh, New Delhi-5.
Ph: 5739508, 5722210 Fax: 011-5751308.
e-mail: southern@del2.vsnl.net.in.

Mustafa Towers,
Near Hotel Ayodhya,Lakdi-ka-pul, Hyderabad-4.
Ph: 3307658. 3307933, Cell: 98490-03679, 98481-52883

బలంగా అతని చేయి విదిలించి కొట్టాను. నివ్వెరపోయాడు.

''దేనికైనా ఓ హద్దుంటుంది. నేనూ మనిషినే. ఇష్టం వచ్చినట్టు దౌర్జన్యం చేస్తే బావుండదు'' అన్నాను.

బిత్తరచూపులు చూడసాగాడు. అంతలో స్వరం తగ్గించి అన్నాను మళ్లీ..

''మీరో గొప్ప రచయితంట క... అభిమానులు సలహాలు అడుగుతూ ఉత్తరాలు రాస్తుంటారు. వాటికి మీ అనుభవం, విజ్ఞానంతో జవాబులు ఇస్తుంటారు. మధ్యలో నేనేమన్నానని నా ద ఈ దౌర్జన్యం?

ఇంతకాలం మీరెలా ప్రవర్తించినా వూరుకుంటున్నాననా?

అది సరే..ఇప్పుడు నేనే అడుగు న్నాను.

నేనేం తప్పు చేశానని నన్ను ఒక ప్రాణం లేని వస్తువుగా చూస్తున్నారు?

మీకంతగా కథల్లో కనిపించేంత గొప్ప సౌందర్యవతి అయిన పెళ్లాం కావాలంటే అలాంటి దాన్నే కట్టుకుని వుండాల్సింది. నేనేమైనా మీ కాళ్ల మీద పడి వేడుకున్నానా...నన్ను చేసుకోండి..నాకు మీ పు తప్ప దిక్కులేదు అంటూ?

పెళ్లాం అందంగా లేకపోతే, నో మూసుకుని వుండాల్సింది. మరోసారి విడాకులు తీసుకోవాల్సింది. ఆమెతో రా త్రిపూట కులకడం దేనికి?

రాత్రి చీకటి పనికి పనికొచ్చే మ షి..


పగలు వెలుతుర్లో మనిషిగా కని ంచడం లేదా?''

ఆవేశంగా నిలదీసి అడుగుతుం ఖిన్నుడైపోయి చూడసాగాడు.

''ఎక్కువగా మాట్లాడుతున్నా అంటే నీకు విడాకులు కావాలా?'' అరిచాడు.

''ఎవరన్నారు ఆ మాట? నేను నోటితో ఆ మాట అంటే ఆ వంకతో నన్ను వ లించుకుందామనా?

అలాంటిదేం కుదరదు. పదిమ దిలో తేల్చు



## దటీజ్ కరీనా!

**మీకు ఫలానా తారతో పడదట కదా, ఫలానా హీరోయిన్‌కీ మీకూ గొడవట కదా అని ఎవరయినా కరీనాని అడిగితే- ఆమె చెప్పే జవాబు ఒక్కటే- "నాక్కు ఎవరితోనూ ఎలాంటి సమస్యలూ లేవు. కాకపోతే అవతలి వాళ్లకే నా వలన ఏమయినా సమస్యలు వున్నాయని వాళ్లనుకుంటారేమో మాత్రం నాకు తెలీదు" అంటూ కొంత తిరుగుడుగా చెబుతోంది. ఈ మాటలకి అర్థం ఏమిటి చెప్మా అని సినీజనాలు తలలు బద్దలు కొట్టుకుంటున్నారు.**

కోవాలి. లేదా కోర్టుకి వెళ్లాలి''

''అబ్బో... తెలివి మాత్రం బా నే వుందే?''

వెటకారంగా అన్నాడు.

''దద్దమ్మగా వుంటే మరింత వే ంచుకు తిందామనా?''

''ఇంతకీ నా పరువునెందుకు బ జారుకీడ్చావు చెప్పు? ఎవతె అది?''

''ఏమో నాకేం తెలుసు. మీలాంటి వ్యక్తే మరెవరైనా వున్నారేమో! అతను నాలాంటి అభాగ్యురాలిని అలా హింసిస్తున్నాడేమో! ఆమె ఫ్రెండ్ రాసుండొచ్చు''

''ఓహో''

''ఇంతకీ నా కథకి ముగింపు ఏమిటంట?''

''నోరు మూసుకుని పడివుండు. లేదంటే వెళ్లిపో''

''ఇదే ముగింపు రాసి పంపండి. ఇంక గొడవెందుకు?'' అన్నాను.

తెగేదాకా లాగడం ఎందుకని అక్కడ నుండి లేచి లోనికి వెళ్లిపోయాను.

అతడు పిచ్చిపట్టినవాడిలా తనలో తాను గొణుక్కుంటూ వుండిపోయాడు.

కాసేపయ్యాక లేచి బట్టలు మార్చుకుని చెప్పులేసుకున్నాడు. అతనెక్కడికి వెళుతున్నాడో అర్థమైంది. వెంటనే వచ్చి గుమ్మానికి అడ్డంగా నిలుచున్నాను. విస్తుపోయి చూశాడు.

''మందుకోసమే కదా వెళ్లేది?

కూర్చోండి నేనే తెప్పిస్తాను. ఆ డబ్బిలా ఇవ్వండి. మీ నాన్నగారితో తెప్పిస్తాను. ఇంట్లోనే కూర్చుని ఇష్టం వచ్చినట్టు తాగి, ఆ తర్వాత తనివితీరా తిట్టి, నానా హంగామా చేయండి'' అన్నాను.

మ్రాన్పడిపోయి చూశాడు.

అతని చేయి పట్టి ''పదండి'' అని వెనక్కి తీసుకెళ్లాను.

అతన్ని మంచంలో కూర్చోబెట్టి ఎదురుగా కుర్చీ లాక్కుని కూర్చున్నాను.

''ఎన్నో కథలు రాశారు.

గొప్ప రచనా శక్తి కలవారు. మీరే మీ కథని ఎలా మలుచుకుంటున్నారో చూడండి. మిమ్మల్ని మీరు ఒక విలన్ పాత్రగా రూపొందించుకుని ఆ పద్ధతిలో ప్రవరిస్తున్నారు. కాదంటారా?

మీరు ఏ మూడ్‌లో వుండి నన్ను ఒప్పుకుని చేసుకున్నారో మీకే తెలియక పోవచ్చు. కానీ జరిగిందేదో జరిగిపోయింది.

నా పాత్రని మీ జీవిత కథలోకి తెచ్చారు. ఇప్పుడు నన్ను వదిలిపెట్టి మరోదాన్ని చేసుకుందామనుకుంటే... మూడోసారి పెళ్లికి నాకన్నా గొప్ప అమ్మాయి దొరుకుతుందని ఎలా అనుకుంటున్నారు?

నేను మాత్రం ఎలా సర్దుకుపోతాను?

జీవితంతో ప్రయోగాలు చేయకండి. మీ అమ్మానాన్నలని చూడండి. పాపం వారు మూగజీవుల్లా అన్నీ భరించి తమ వంశ ప్రతిష్టకు వారసులు కావాలని ఆశగా ఎదురుచూస్తున్నారు.

వాళ్లకోసమైనా మీరు మీ ధోరణి మార్చుకోండి. క్రమంగా అన్నీ సర్దుకుంటాయి''

అంటూ అతని చేతిని మృదువుగా నొక్కాను.

అతని మొహంలో భావాలు మారిపోయాయి.

''ఊ'' అంటూ తలవూపాడు.

''థాంక్స్'' అన్నాను. అతనిలో మార్పు వస్తుందని నమ్మకం ఉంది.

నా ఫ్రెండ్ రాసిన ఉత్తరమే అది..కానీ కొంతవరకైనా ఉపయోగపడింది. ☆